రెండే మాటలు.

తొలిసమర్తలో తొలుకాడే యౌవ్వనానికి—.

మలిసమర్తలో మలుపులు పొందేయవ్వనానికి—

భేదం తెలుసుకోవడం ప్రతివ్యక్తికీ—

ధర్మమే నని దీన్ని చదివింతర్వాత—

మీకే తెలుసు కుంటారు—

నమ్మనవ పెట్టుకొంటి!!!

"రచయిత"

శ్రీనివాస ప్రెస్ రాజమండ్రి.

"శాస్త్రీ—గెజిట్ వచ్చిందిట ఇవ్వాళ"

"రానియ్యవోయి—నాకేం ఆశలేమ్మ..ఏదో పాసు—అంతే"

'అలా అనకు—ప్రొఫెసర్లంతా- ఏకమాటకిస్తుం దంటున్నారు నీలకంఠం ఫస్టుక్లాసులో వస్తాడని'

"జబ్బుచెయ్యకుండావుంటే ఫస్టుకేం గాని ఏదో క్లాసు ...ద్దే?"

...ప్పుడుకూడా వచ్చేతీరుతుంది— పెద్దల ఆశీస్సులు రిత్త ...?"

"వెఱ్ఱివాడా! నామీదుండే అభిమానంచొప్పున అంటారే ప్రశ్నలురాసినవాణ్ని నాకు తెలియదా!" ఏస్థితిలోనుంచి వరీ...ర్చున్నానో నువ్వెఱగవు?"

"అయినా తప్పకవస్తుందని అందరికీనమ్మకం'

"నా తలదన్నే బుద్ధిమంతులు— విశ్వనాధం—వెంకటాచారి—త్యాగప్పిడుగు—వీరభద్రం—ఎంతోమంది ఉన్నారు"

"తినబోతూరుచులెందుకు'

అయితే వెళ్ళిచూసొద్దాంరా గెజిట్ అంటూ మ్యునిసిఫల్ ...కువెళ్ళి గెజిట్టు తీసుకున్నారా నీలకంఠం_అతనిసహాధ్యాయి. సహాధ్యాయి పుటలుతిరుగవేస్తున్నాడు. నీలకంఠం ముఖవత్రిం ...స్తున్నాడు. ఆసహాధ్యాయి చంద్రశేఖరం—అలా గెజిట్ ...గవేస్తూ—చటాలున ఆగిపోయాడు—తొందరగా చదవడం ...యుదలెట్టాడు.

"చూడవోయి- నీలకంఠం—నీవు యూనివర్శిటీకంతకీ ఫస్టు క్లాసులో వొచ్చావు. దానికి రెండుగోల్డు మెడల్సున్నాయి"

"ఏదీ-చూద్దాం"

"ఏమిటో చూసేది-పెద్ద బ్రహ్మాండం బద్దలయిందా?"

"ఇలా అవడమెందుకు? మానుకో— 3 మెడల్సు కొట్టావు"

మన కాలేజీనుంచెళ్ళిన 47 మంది లోను 9 మంది ప్యాసయ్యారు. అందులో క్లాసు నీకొక్కడికే వచ్చింది.

'ఏం రావడం'

'ఇంకా ఏమి కావాలంటావు"

"ప్రెసిడెన్సీ-"

"అదే వచ్చింది-తిన్నగా చూడు"

"వీధిలో కారాగిందెవరిదో చూడు"

ప్రిన్సిపాలుగారు - మహామహోపాధ్యాయులు వచ్చారు"

"నమస్కారమండీ"

అని ఆమహోపాధ్యాయుల దగ్గరా తమ కాలేజి అధికారులిద్దరకూ చేతులు జోడించాడు. ప్రిన్సిపాలుగారు నీలకంఠాన్ని చూచి—

'నీలకంఠ శాస్త్రీ! గెజిట్ చూశావు కదూ?"

'చూశానండీ'

'మా కాలేజీకి నీవల్ల మంచిపేరు వచ్చింది"

'ఇదంతా తమ దయేనండీ'

'మాదనేది యేముంది, నీ మేధావిత్వము- మనీషిత్వము,

'దానికి నా గురువర్యులందరే కారకులు"

"మేం ఎంతమందికి చదువు చెప్పడం లేదు- పదమూడేళ్ళ నుంచి మా కాలేజీనుండి ఏటేటా విద్యార్థుల నెందరినో పంపుతున్నాం— ఇంత ప్రతిభగా ప్రాచ్యవిద్యత్పట్టము నార్జించిన వాడు— లేడు— యువరాజాగారి పట్టుదలను— మా కాలేజీ గౌరవాన్ని నిలిపావు. మా ఆనందం తెలుపడానికే వచ్చాము"

'నా అభివృద్ధిని కాంక్షించినవారు — నా పాలిటి దైవాలు. ఆశీర్వదించాలి'

'మేము నీ పురోభివృద్ధి కోరుచున్నదమే కాకుండా — మనఃపూర్వకంగా నువు చేస్తున్న సహాయము కూడా చెప్పదలచుకున్నాం"

'అంతే నేను కోరుకున్నది.'

"ఆచార్యవర్యా! శేషించిన పని ఏమిటో చెప్పండి'

మన మహోపాధ్యాయులంటే — నీలకంఠశాస్త్రిగారు, శాస్త్రి — ఎల్లుండి బుధవారంరోజున కాలేజీలో సన్మానించటానికి — మా కాలేజీ తరఫున సన్మానం జరపడానికి తీర్మానించాం — మహారాజా వారు అధ్యక్షులుగా ఉంటారు. ఆహ్వానపత్రాలిప్పుడే ఇచ్చివచ్చాం'

"తమ మాట ఇద్దుండా!"

"మరి మేము వెళ్ళివస్తాం"

అని అతిథులిద్దరూ వెళ్ళిపోయాక ఆ సహాధ్యాయులిద్దరూ ఏవో కబురు చెప్పుకుంటున్నారు. పక్కనున్న శాస్త్రి తన సహాధ్యాయునితో "మనమిద్దరమూ ఇప్పుడే గురువు గారింటికి వెళ్ళి నమస్కారాలు చేసి వద్దాం. ఆయన పొద్దుటనే చెప్పవలసింది. వారు మనింటికి రావడం మంచిది కాదు"

అని యిద్దరూ బయలుదేరి గురువులందరిండ్లకూ వెళ్ళి అభివందనాలు చెప్పేసి మొనరించినవారు వెళ్ళిపోయారు.

నీలకంఠశాస్త్రి ఒంటరిగా కూర్చుని, స్నేహితులకు — శిష్యులకు — దండిగా పరామర్శ తన పరీక్షాఫలితాలని తెలుపుతూ చేస్తూ లేఖలు వ్రాస్తున్నాడు.

ఇంతలో పోస్టుమ్యాను వచ్చి శాస్త్రిగారికి రెండుత్తరాలు యిచ్చి వెళ్ళాడు. అందులో ఒకటి ఒక స్నేహితునివద్దనుంచి వచ్చిన అభినందనలేఖ. రెండవదానికి పసుపు వ్రాసి ఉంది. చిరునవ్వు మొగంతో ఆవుత్తరం విప్పి యిలా చదివాడు.

చిరంజీవి నీలకంఠశాస్త్రికి,

మామ నారాయణ ఆశీర్వచనములు.

ఇచ్చటంతా క్షేమము, నీక్షేమము. వ్రాయించవలెను. పరీక్షాఫలితములను తెలుపవలెను. వేసగి శెలవుల కిచ్చటకు రావల సినదిగా నేను ఏదేవదే వ్రాసినా రాలేదు. తర్వాత చి॥ సౌ॥ నాకుమార్తె యీజ్యేష్ఠశుద్ధ సప్తమీ సోమవారం రోజున ఉద యము గం ౮—౩౦ నిమిషములకు ప్రథమరజస్వలయైనది. కావున స్నానమురోజునకు నీవు తప్పక రావలెను. మీతలిదండ్రులకుకూడ వ్రాసియున్నాను. తప్పకరావలయును”

నారాయణ

అనివున్నజాబును రెండుమూడుమారులు చదివికొని రాధా ప్రణయాకాంక్ష హృదయసీమ నటింప చిరునవ్వు నవ్వుకొనుచు తాను స్నానమునాటికి వచ్చుటకు వీలులేదనియు ఆదివారము రాత్రి బండిలో వత్తుననియు మొదలగు నంశములతో ప్రతిజాబు వ్రాసి నాడు. జాబులను వ్రాసి ముగించి తిరిగి మామగారువ్రాసిన ఉత్త రాన్ని నాలుగుమార్లు చదివాడు. దానిని మడతపెట్టి టేబిలులో పెట్టాడు.”

మరోపదినిమిషాలకి అతనిసహాధ్యాయుడైన ఆనందరావు వచ్చి కుర్చీలోకూర్చుని ఎదురుగుండావున్న పసుపుమరకలతోనిం డిన జాబును విప్పుతూ—ఈశుభలేఖ ఏమిటోయి—అని అడిగాడు.

“చదివిచూస్తే నీకే తెలుస్తుంది”

అనేసరికి ఆనందరావాజాబు నామూలాగ్రంగా చదివి ఆనం దంపట్టలేక శాస్త్రిబుజాలు పట్టుకొనిఊపుతూ—అన్నీకలిసొచ్చాయి అన్నాడు.

“ఏంకలిసిరావడం”

'నువ్వు చెప్పకపోయినా—ఉత్తరం సాంతంగా చదివాగా!"

'ఇప్పుడే జాబొచ్చింది—ఎప్పుడు చెప్ప దన్నావు—కాక ఏమని చెప్పను!"

"ఇదేం చెప్పకపోవడానికి పాపా—అపకీర్తా?

"అదికాదు—ఎంతటివాడికైనా యిలాంటిసంగతులు చెప్పడానికి సిగ్గుకాదటోయి."

'నాదగ్గరకూడానా—రెండేళ్లనుంచి ఏకోదరులుగానున్న నాకు చెప్పడానికి సిగ్గేనా!"

"ఇదేమయినా ఘనకార్యమా!—పైగా మహాభారం వహించడం కూడాను"

"మామా త్రిమూర్తులంటివారికే యీ భారం తప్పలేదు మనకా!"

'సంసారభారం చాలా అవస్థోయి — చాలినంత సంపాదనం లేనేగాని పెళ్ళాడకూడదు."

"నీకేమయ్యా—అప్పుడే నీలకంఠశాస్త్రి కాలేజీలో ఉపాధ్యాయుడవుతాడని—యూనివర్సిటీలో రీడరు అవతాడని వదంతులు బయలుదేరాయి.'

'ఇవ్వన్నీ వదంతులే, వానివల్ల మనకేం లాభంలేదు'

"అల్లాఅనకు. ఇది వెట్టివెంగళప్పనోటంట విన్నమాటకాదు. మహామహోపాధ్యాయులవారి నోటంటవచ్చినదే. చప్పుకబురు కాదు."

"అలాగయేటట్లయితే కొంతభారంవహించి ఏదో గెంటొచ్చు'

"శాస్త్రీ—నాకు తెలియకడుగుతున్నాను. నీభార్య వయస్సెంత'

"పదమూడు వెళ్ళివుండవచ్చు—లేక జరుగుతోండవచ్చు."

'ఎప్పుడూ ఇంగ్లీషు నవలలేనా చదువుతుంటావా?'

"అప్పుడప్పుడు కొన్ని అనువాదగ్రంథాలలోదనమే'

"అయితే అన్నీ—ఇష్టమొచ్చినవి చదివేస్తావు"

'ఆ—అనువాదాలు తెలియకుండానే ఓమారు తండ్రిదగ్గర కూచుని వసుచరిత్రలో పద్యాలు చదువుతూంటే నేను విన్నాను."

'చాల మంచిది! ఆ పాటి తెలిసినవాడే'

"తెలివికే తక్కువలేదు — తీరుబాటుకే మీలో లోపంలేదు—తీవ దం—చదవట —అంతే"

"కావలసినంత భాషాజ్ఞానం తెలుసుంటుంది'

'లేకపోతే కలిపిస్తాం"

"అలాచేస్తే మరీ బాగుంటుంది.'

"ప్రయాణమెప్పుడు రమ్మంటాడాయనక్కడికి"

'ఓమారు వెళ్ళిరావాలి—వెళ్ళనా?"

'ఎల్లుండి మూడుంటకానే విడతాను. పెళ్ళయినతర్వాత ఇది రెండోసారి నవెళ్ళడం'

"అప్పటికి నీఅర్ధాంగి బాల్యయౌవనదశలకి మధ్యతిచ్చాను తో ఉందన్నమాట"

'అలాగేఅనుకో'

"అయితే మనం తిరిగి యెన్నాళ్ళకి కలుసుకుంటామో—"

"ఎన్నాళ్ళోనా?"

'కొత్తగా అర్ధాంగిదగ్గరకెళ్ళడంతోటే పాత స్నేహితులను మరుస్తారేమో!"

"కొత్తఅర్ధాంగేవిటి—భావకవిత్వం మొదలెట్టావు'

'నూతనంగా కాపురానికొచ్చే—అనిఅర్థం'

'నీకవిత్వంబండబడ—అదేమిటోయ్'

“మీరు గొప్ప స్త్రీ! మన [illegible] విషయంలో నాకు—టీచరు గిరీశం కాలేజీ [illegible]

‘ఏ విషయంలోనూ!’

‘స్త్రీకి స్వాతంత్ర్యం [illegible] వ్యక్తి స్వాతంత్ర్యం — ప్రవృత్తి కావడం విషయంలో’

“జగదేమంటావు!”

“శీతోష్ణ పరిస్థితులు—నోట—ఏమో”

‘నువ్వేమన్నావు!’

“ఏదో పిడివాదం మన శాస్త్రాలని బట్టి చేశాను’

‘తుదకేమన్నా తేలిందా!’

‘ఏమీ తేలలేదు’

“అయితే ఆ విషయంలో మనమిద్దరమూ చర్చచేద్దాము—కానియ్యి’

‘నీతో వాగ్వాదం చర్చచేసే శక్తి నాకుంటేగా?’

“అలాంటా వేమిటి? నువ్వు చాలా సంస్కృతంలోను—తెలుగులోను గ్రంథాలు చదివావుగదా!”

‘గ్రంథాలు చదివినంతమాత్రంచేత అశక్తులం అవడము. దానికి కొంత వాక్పటిమ—శాస్త్ర పరిశోధన—అనుభవం గూడా వుండాలి.’

“ఈ విషయాల్లో నీకన్న నేనేమంత అధికుణ్ణి’

“అధికుణ్ణి కాసంటే నేనొప్పుకోను—నేనేకాదు—మన కాలేజీలోని విద్యార్థులు—పండితులూ గూడా అంగీకరించరు.’

“నువ్వెప్పుడూ [illegible]ంటావు!”

‘నేనప్పుడన్న వాదం విషయంలో నీ అభిప్రాయమేమిటి!’

“ఆ కాలేజీ విద్యార్థి నా వాదన [illegible]!’

‘కొంతవరకు’

'దాన్ని ఆధారంచేసుకొని నాతో అతడే నువ్వనుకొనివాదన చెయ్యి'

'ఆశక్తివుంటే—ఏదోపక్షం అవలంబించివాదనచేసేఉండును'

'నాఅభిప్రాయంమాత్రమే చెప్పమంటావా?'

'ఔను'

"దాన్నిగూర్చి చెప్పాలంటే పవాలక్షగ్రంథముంది. రోజంతా పుచ్చుకుంటుంది."

'మనకిరోజస్తమానం పనేముంది—కానియ్యి—నేను కొంతయినా నేర్చుకుంటాను."

"నీకల్లాటి ఆసక్తివుంటే—విను"

'మనభరతఖండంలో అనాదినుంచీ నేటివరకు వివాహాలు—అనేకవిధాలుగా జరిగాయి—జరుగుతున్నాయి. మహర్షులు మన వివాహాలవిషయంలో కొన్ని కట్టుబాట్లను చేసారు.'

"ఆకట్టుబాట్లు ఏవి—ఎందుకోసంచేసారు'

"ఆడపిల్లలకు ఎనిమిదోయేటగాని — తొమ్మిదోయేటగాని పదోయేటగాని పెళ్ళిచెయ్యమని శాసించారు. అంతకుతప్పితే రజస్వలయినట్టుగానే భావించమన్నారు."

'ఆశాసనంమాత్రం ఏంబాగుంది."

"ఆకాలానికది అనుగుణ్యంగా వుండేది?'

'ఏకాలానికైనా అనుగుణ్యంగా వుండాలిగాని మహర్షులు విధులు తారమారవనా?

"వారికాలంలోమట్టుకు తారుమారుకాలేదు. పొరబడకు. పిదప కాలంలో అయిఉంటాయి. అయ్యాయికూడాను,మహర్షుల శాసితకాలం చాలావరకు గడచినతర్వాత రజస్వలానంతరవివాహాలు వచ్చాయి. మళ్ళాఅవి మారిపోయి మహమ్మదీయులకాలంలో బాల్యవివాహాలు జరుగుతూవచ్చాయి"

'అందువల్ల దేశానికైనా— మరోదానికైనా—అపర్థము కలిగిందా!'

'ప్రతివిషయంలోను- ప్రతిపనిలోను అర్థాలూ- అనర్థాలూ కూడా వుంటాయికదా!'

'మహాత్ములు చేసినకట్టుబాట్లు ఇంకా యేమిటి!'

'వధూవరులు వివాహమైనది మొదలు పునస్సంధానం జరిగేలోపున ఏపరిస్థితుల్లో ఎన్నిచోట్ల కలిసినా ఒకరితో నొకరుమాట్లాడుకోడం, (అనగా వాక్పార్శ్వ)- ఒకరినొకరు తగలడం (అనగా తనుస్పర్శ) కూడదన్నారు'

'పునస్సంధానం కాకముందు దనలు కలవనే కలవరుగదా!'

'ఎందుకు కలవరు- కలుస్తారు— అలా కలిసేటట్లు- ఒక ఆచారాన్ని మహర్షులే అమల్లోపెట్టారు కట్టుదిట్టంగా'

'ఏమని'

'వధూవరులిద్దరిని, బంధువులని, పక్వాలని వారింటికి వీరు, వీరింటికివారు, రాకపోకలు చెయ్యాలనే ఆచారం'

'అందులోవున్న విశేషమేమిటి?'

'అల్లుణ్ని అత్తవారింటిగడితే మూడురోజులకన్న ఎక్కువవుండద్దన్నారు, ఏదైనా చిక్కువస్తే మరోరెండురోజు లుండవచ్చునన్నారు. అంతకన్నా అవసరమైన వత్తిడి కలిగితే రెండురోజులకు ఛాన్సిచ్చారు. అంతా ఏడురోజులు, అంతకన్నా ఎక్కువుండద్దన్నారు.'

'ఓహో! శ్వశురగృహనివాసస్స్వర్గతుల్యో నరాణాం' అదే కాబోలు!'

"అవును- అలాంటప్పుడు వారు పరస్పరం కలుస్తారుగదా— అప్పుడన్యోన్యమూ- మాటలాడుకోవడం, ఒకరొకరు ముట్టుకోడము కూడదన్నారు.

'దాంపత్యంలో కలిగే ఫలితం'

'చెప్పేది పూర్తికానీ. తను స్పర్శ- వాక్స్పర్శ- పరస్పరం ఎప్పుడైతే కలిగిందో అప్పుడు ఒకరివద్దనున్న చెడుగుణాలు ఇంకొకరికి తెలిసిపోకుండా- ఒకరి దగ్గిర లేనివాడు సుగుణాలు మాత్రమే- వెల్లడౌతాయి. ఆవిధంగాను సుగుణాలుమాత్రమే వెల్లడికావడం చేత- ఒకరిమీద నొకరికి సద్భావం కలిగి, అదియావ్యానావిర్భావంలో ప్రేమగా- మారి, ఆ ప్రేమలత పునస్సంధాన కాలానికి వారి హృదయాల్లోనాటి- వారు సుఖకరమైన జీవయాత్ర గడుపుతారు.

'లేకపోతే'

'నా... అవకతవకగుణాలన్నీ బయటపడి, ఒకరిపై నొకరికి అసహ్యం కలిగి, ఆప్రేమలతకు వేరుపుర్వట్టి- క్షీణించిపోయి- పునస్సంధాన కాలానికేగాక- యావజ్జీవము- గృహకల్లోలాదు లుద్భవించి సుఖజీవనం గడపలేరు?

'బాగా అర్థంకాలేదు - సోదాహరణంగా చెప్పు"

'విను, నువ్వేవున్నావు. కొత్తగాపెళ్ళయి అత్తారింటి కెళ్లావు నువ్వత్తారింటి కెళ్ళేటప్పుడు, లేకపోయినా అప్పోసప్పోచేసి—కొత్త బట్టలు కట్టించుకు పోతావు. ఒక పేదతనంగాని, మురికితనంగాని, మరియితర లేదుర్గుణంకాని బయటపడనివ్వవు. వారుకూడా, పిల్లని శుభ్రంగా వుంచుతారు, మంచిబట్టలు కట్టిస్తారు, ఇల్లంతా వెల్ల వేస్తారు, వెండికంచం వగైరాలు, ఎరువు పట్టుకొస్తారు, కాఫీ అలవాటు లేకపోయినా, ఆమూడురోజులూ, తాగుతారు. నువ్వుమాత్రం, సిగరట్లలవాటుంటే, ఏచాటుకోపోయి కాల్చుకొస్తావు. ఆపిల్ల నీమొహంట తెచ్చాడుతూనే వుంటుంది. పెద్దలకు వీలులేకపోతే ఆమె కాళ్ళు కడుక్కోడానికి నీళ్ళిస్తుంది. అవసరమైతే భోజనంకూడా వడ్డిస్తుంది. అల్లాటప్పుడుకూడా యీరెండు నిబంధనలు అమల్లోనే

వ్యుంటాయి. మన్యోనా మాఅక్షరాలెప్పుడూ ఇంట్లోనే వుం టాయి కాబోయే పెళ్ళికూతుర్లు. అతనూ, సాభర్త మనస్సుల- పరిశుభ్రం జీవితాలు, రెండు ఆత్మలు లోపలా, పాపిష్ఠి కుంటుంది. మన్యోనూ ఎల్లప్పుడూ కొత్తగానే వుంటా — గుణవతి, సుప్రజ్ఞా అనుకుంటావు, తెలిసిందా?'

"ఇప్పుడు బాగానే వుందోయి'

'ఇక ప్రస్తుతంలోకి వద్దాము. స్త్రీకి శీలోన్నతి కోసం వాసభేదం వల్లా, మరో కారణంవల్లా, ప్రకృతి రొప్పడూ అభివృద్ధికాదు. అది వట్టిమాట. ఈనాటి పాశ్చాత్య నాగరికతోకనులు చెప్పే మూఢ వాక్యాలు నా ఉపన్యాసాలలో విని పోస్తారు.

'ఒక పల్లెటూర్లో పిల్లకి- పదహారేళ్ళపిల్లవాడికి వివాహం చేసా రనుకో, వదా సంకోచం లేదు గారో, తప్పితే, రెండు గార్లో, అత్తా ల్లుళ్ళొస్తుం టారు. మనము గ్రహించే వరకు ఆస్తిపాయిరు కొం కోడలు అత్త వారింటికి పండక్కి పిలవగా ఇంకాకా చెప్పితే అలాంటి సీటుగోటు లతో వెళ్ళారు. అల్లుడు కొత్తగా అత్తారింటికి వెళితే, అనికి పరిత్యే కమైనా. విశిదికింద ఓగడిస్తారు. అందులో నాగాం, మనమనుకొన్న వరుడు అత్తవారింటికి వెళ్ళినవాడు మధ్యాహ్నం, పిల్లతండ్రి, అన్న దమ్ములూ, భర్త అంతా భోజనంచేస్తున్నారు. ఆఅమ్మాయి తెల్లని తమలపాకులకు సున్నంరాసి, ఈనెలూడ్చి, చిలకలుగా చుట్టి, భర్త భోజనంచేసి చెయ్యి కడుక్కొని వచ్చి పడుకునే పడకగదిలో మంచం మీద వెండిపొందానులో సుగంధ ద్రవ్యాల సహితంగా పెట్టింది. తానేమో తలుపుచాటుగా వుంచుంది. అతడు గదిలోకెళ్ళి, మంచం మీదున్న సరంజామా చూశాడు. ఆపిల్లచాటునున్నట్టు తెలుసును. ఇదెవరు పెట్టారిక్కడ! ఇంకెవరు పెడతారు- ముద్దరాలేగే— అని ఆశ్చర్యమూ...ఇలాంటి మంచితనంగా కోరుకున్నందుకు సంతోష

వడుతూ— ఆనందంగా తాంబూలం సేవిస్తాడు. ఆతని ఆశ్చర్యాము సంతోషము చాటునుండిచూసిన ఆపిల్లకు శరీరమంతా జలదరించి ఏవేవో భావాలు మనస్సులో పుట్టుకొచ్చి— అలాంటి సమయంలో ప్రకృతి—

'అభివృద్ధి పొందుతుందా—ఓస్."

"అంతే రెండోదినమ—ఆకొత్తల్లుడికి ఆగదిలో పక్క వేస్తుంది. పైకెడితేమాత్రం ఎవరు పరిచయం, అలాగే సాయంకాలంవరదాకా గదిలో నవుండి అప్పుడలా మూడు వెలుపలికి షికారు వెళ్ళి ఓపాటలో తిరిగి యింటికొస్తాడు. పానం వచ్చేసరికి వీధితలుపు గడియవేసి వుంటుంది— ఆ యింటిలో వసతి కంతా కొత్తే— ఎవర్ని పిలుస్తాడు—— ఏమని పిలుస్తాడు. తలుపుమాత్రం చప్పుడుచేశాడు- అత్తగారు వంటింటోవుంది. పిల్లేమో కట్టికి అగ్గి అందిస్తో వంటకు సహాయం చేస్తోంది. మగాళ్లంతా ఏవో పనులమీద బయటకు పోయారు.

అయితే ఆ యింట్లో అందరికంటే తేసంతోషంగావున్నదాపిల్లే. ఆమె తలుపుదగ్గిరకొచ్చి మొగుడేమోనని అనుమానించి ఎవరు వారని పిలుస్తుంది. ఆపిలిచేదెవరో యువతీమన్న మొగుడికి తెలుసు. వీధితలుపుకొట్టే వారెవరో ఆపిల్లకి తెలియదు భర్త అని అనుమానం—ఆయిద్దరికీ అప్పుడెంత ఎడముంది—జానెడు. అయితే మధ్యను తలుపేఅడ్డం—అదితీస్తే యిద్దరూఎదురవరూ ఒంటరిగా, ఆఅమ్మాయి "పిలిస్తేపలకవేం' అని చటాలున తలుపుతీసింది. ఇట్టేచూస్తే మొగుడు—నవ్వేసుంటూ ముఖానికి పైటచెంగడ్డంపెట్టుకొని వెలవెలబోతూ యింటిలోకి వరుగెత్తుతుంది, అలాటిసమయంలో యువతికి ప్రకృతి—

అభివృద్ధిపొతోందన్నమాట—ఎక్సలెంట్.

"ఇక మూడవఘట్టంవినూ—ఆయింట్లో అందరికన్నా ఆకొత్త భార్యాభర్తలమీద చెప్పనలవికానంత ప్రేమ—అభిమానము—కలది ఒకవ్యక్తే పిల్లతల్లి. అల్లుడొచ్చి రెండురోజులయింది. ఇంట్లో అందరితోను కొద్దికొద్దిగా పరిచయంఅవుతోంది. అల్లుడేమో గదిలోంచి బయటకొచ్చి లోపలిసావడిలో ఏదోగ్రంథం తిరగేస్తో కూచున్నాడు. అత్తగారాసాయింట్లో ఒకప్రక్కగా బియ్యం బాగు చేస్తోంది. కూతురు గదిప్రక్కతలుపుచాటున ఓరచూపుతో భర్త వేపు చూస్తూనిలబడింది. తల్లికూతుర్ని—ఫలహారపళ్లెం పట్టుకొచ్చివ్వావే అతనికంది. గునిసిగునిసి గబ్బున పళ్లెంపట్టికెళ్ళి అతని ప్రక్కనబెట్టి మళ్ళీ తలుపుచాటుకెళ్ళి నుంచుంది. అలాంటప్పుడు అత్తగారు—నాయనా! ఫలహారంచెయ్యి—నీభార్యతయారుచేసింది — పాలకుండపొంగిపోతూంది కాసిన్నినీళ్ళు చల్లిరాఅమ్మా అంటే కదిలేదికాదు మొన్నటిదాకా—నువ్వొచ్చిన ఈరెండురోజులనుంచీ నాకు ప్రతిపనిలోను తనంతతానే సాయంచేస్తూంది నీకెక్కడేలోపం వస్తుందోఅని—అంటే అల్లుడు పుస్తకం ముఖాని కడ్డంగాపెట్టుకొని నవ్వాడు. అప్పుడు తలుపుచాటునుంచి పిల్లబయటకొచ్చి 'నేనం దుకోసమా చేస్తూంట—అని తల్లిని బుజ్జగిస్తుంది — ఆవ్యక్తులిద్దరినీ కూడా వారినెక్కువగా ప్రేమించేవ్యక్తిదగ్గర దూరదూరంగావుండేటట్టుచేసాను. ఆలాంటప్పుడు స్త్రీకి ప్రకృతి—

"అభివృద్ధౌతుందా!—వెరీనైస్"

'ఇకనాలుగోఘట్టం—నాలుగోరోజున నేవెళ్ళిపోవాలని మామగారికి చెప్పాడు. ఇంకానాలుగురోజు లుండమన్నారు. వెళ్ళిపోవాలని నిక్కచ్చిగాచెప్పాడు. మనహిందువుల్లో కొత్తల్లుడత్తారింటికి పండక్కొస్తే వెళ్లేరోజున తలంటిపంపడం ఆచారం—అందులోనూ పూర్వం ఇంట్లో ఏసువాసినీస్త్రీవుంటే ఆమే అంటడం అలవాటు—

ఇప్పుడు నాగరికత బలిసిపోయిం ఆవిడకి మంగళ్ళి పురమాయిస్తున్నారు. మనం చెప్పుకునే అల్లుడికి అత్తగారే తలంటడానికి పూనుకుంది. నెత్తిమీద చమురెట్టింది—ఒడలంతా తైలమర్దనం— నలుగూ పెట్టింది. కూతురిచే కుంకుళ్ళుకొట్టించి నానవేయించింది—ఆయనకే యిప్పుడు పులుసు ఒకరుపోస్తే—తలఒకరురుద్దాలి—అందుచేత తల్లి కూతుర్ని—ఇలావచ్చి పులుసుపొయ్యమ్మా—అంటూ పిలిచింది. కూతురు సిగ్గుచేత రావడానికి గునిసింది—కళ్ళుమూసుకున్నాడులే రావమ్మా అంటోంది. కళ్ళల్లోపులుసుపడుతుందని యిల్లుడు కళ్ళుమూసుకున్నాడు. ఇక్కడ తనుస్పర్శ—వాక్స్పర్శననే నిబంధనలనూసడలించకుండానే ఆవ్యక్తులిద్దర్నీ సమానంగా ప్రేమించేవ్యక్తికి—అతి సమీపంగా చేర్చాడు—పిల్లపులుసుపోస్తూ— భర్త యంగసౌష్టవం కలువుతీరా చూస్తుంది. తనభర్తకీపాటిసేవ చెయ్యగలుగుతున్నాననే ఆనందంతో శరీరం గగుర్పాటొంది ఆసమయంలో ప్రకృతి —

'అభివృద్ధి అవుతుందా— పెరీనైన్-నాహృదయంలో హత్తుకుపోయేటట్టుగా చెప్పావోయ్. ఇక చాలిద్దాం—మళ్ళీ కలుద్దాం'

౨

శేఖరంగారి ప్రతిజాబు చూచుకున్న సత్యానందంగారాయన తెలివితేటలికి— మూఢత్వానికి— అసహ్యించుకొని— కొడుక్కీ— అల్లుడికీ— భార్యకీ—కూతురుకీ— ఆవుత్తరం— చదివి- వినిపించాడు.

అనంతరం కొడుకునిఒంటరిగా పిలిచి నాయనా! ఈవిషయంలో నీఅభిప్రాయమేమిటో చెప్పమని అడిగాడు.

'మీకన్న నాకు ఎక్కువ తెలుస్తుందా—కనుక— మీ అభిప్రాయం చెప్పండి"

"అది భావ్యంకాదు. నీ ఇష్టాన్ని బట్టి నేనీ విషయంలో నడుచుకోవాలి. ఆలోచనా మూర్ఖత్వం చూపావు—" అంటే నీ అభిప్రాయం చెప్పు"

"నాకేంతోచడం లేదు"

'బాగా ఆలోచించుకొని చెప్పు"

'నాకు ఏ ఆలోచనా పాలుపోవడం లేదు'

'అలాగంటే ఎలాగ'

"మన వంగరమూ కలిసి ఆలోచించి యేం చెయ్యాలో నెమ్మది మీద చేద్దాం.'

'ఇది నెమ్మదిగా చేసేవని కాదు. ఆలస్యం కూడదు."

'అమ్మనీ—చెల్లినీ—బావనీ పిలుచుకొస్తానుండండి"

అని ముగ్గుర్నీ అక్కడికి తీసుకొచ్చాడు, అయినా కూడా కూర్చున్నారు. సత్యానందగారు అల్లుణ్ని—

"ముందునంగతి యేంచేద్దామోయి'

"వంచేసినా బాగా ఆలోచించి చెయ్యాలి"

"నీ ఉద్దేశం చెప్పు'

'అసలు మరదిగారి ఉద్దేశం కనుక్కోండి"

"వాడు నాకేం చెయ్యాలో తోచటం లేదన్నాడు"

'మీ అభిప్రాయమేమిటి?"

"నా అభిప్రాయం చెప్పడానికేమి చెప్పేస్తాను—నే నోతోర్క ఇదివరకే వచ్చేశాను— నాక్కావలసింది పరువు మర్యాదలు— డబ్బు ప్రధానంగాదు గప్పున తేలిస్తే వాడి మనస్సు చిత్తుకుక్కా నంటుందే మోనని సంకోచిస్తున్నాను.'

"అయితే ఎవరిఅభిప్రాయాలు వారు తెలుపండి'

'ముందుగా వాడిఉద్దేశం తెలితే బాగుండును"

"తెలడానికేముంది-పిల్ల నేలుకోవడమూ, ఏలుకోకపోవడమూ అనేదే తేలవలసింది. అంతకన్నా వేరేదీపరిష్కారం కాదు. ఆయన గౌరవం ఎవడికావాలి—తండ్రి తప్పుచేస్తే ఆఫలితం కూతురనుభవించనా?"

"అది న్యాయం కాదు—న్యాయమని యెవ్వరూ అనరు"

"దానివిషయం బాగాఆలోచించి ఆపిల్లకి బాధకలుగనివద్ధతిని కనిపెట్టి సాధ్యమైనంతవరకు పొత్తుకుదిరేటట్టు చూడాలి"

"దానికిమార్గాంతరం— లేకపోలేదు—కాని అంతా న్యాయస్థానంద్వారానే జరగాలి'

"ఎలాజరిగినాసరే పిల్లకు హానికలుగకూడదు."

'ఆమెనిరపరాధ—తండ్రి మూఢాతిమూఢుడు"

'అతనితో సంపర్కంలేకుండా—పిల్లకి బాధకలుగకుండా తెగతెంపులుచేసుకోవాలి'

"నాయనా—పిల్లమీదనీకు మక్కువున్నదా—లేదా—?"

"తక్కేమి? అదే నేనాలోచించేది!'

"ఆలోచించవలసిందే అది. ఆ అమ్మాయికి నీపైమక్కువ వున్నట్లు గుర్తించావా?"

"ఉన్నదని నిర్ధారణగా చెప్పగలను"

'అయితే వాళ్ళతో సంపర్కం ఆజన్మాంతం వదులుకునేషరతుమీద పిల్లనేలుతావన్న మాట"

'నిస్సంశయంగా'

'అదెల్లాకుదురుతుందండీ"

"ఎం చేతకుదరదు?"

"పిల్లపుట్టిల్లు తలపెట్టుకుంటావుండాలిగదా!"

'అంతే'

"అది సాధ్యంకాదేమోనని నాఊహ'

"ఎందువల్ల'

"కలిదంపతులిమీద మమకారం అజ్ఞానంతో ఉండడమంటే మాటకాదు! దానివల్లఆపిల్లకు బాధకలిగి తేఎన్నోచిక్కులొస్తాయి"

'ఆమార్గం కుదరకపోతే వారిఇష్టంమీద యింకోపిల్లను తొందరగా పెళ్ళిచెయ్యాలి; ఆలస్యం కాకూడదను.

"పిల్లవునతానుమంటూంటే మనకుమాత్రం శ్రేయస్సా!"

"అదే శ్రేయం—మరిఏంచేస్తాం"

'అబ్బాయి-ఏదో నిశ్చయానికి రావాలి— వైకిరో వేకి అయిపోవాలి'

"ఏమండీ! మధ్యవర్తినెవర్నైనా వంపుతేనో"

'వంపచ్చు—దానికి ఫలానామార్గంగా అని తేలద్దా'

'నాన్నగారూ! ఇదంతా నాపూర్వజన్మసుకృతం— కర్మం పిల్ల మాత్రం నింవరాధ-దాకు వదలిపెట్టాలనిలేదు. ఎలావీలవుతుందో తోచటంలేదు—

అని కొడుకు గోలపెడుతున్నాడు. అంచేక ఒకమధ్యవర్తిని వంపుతాను. అతడు అన్నివిషయాలునిర్మొగమాటంగా చెబుతాడు. ఇదమిద్ధమని తేల్చుకొస్తాడు. ఆవంపే మధ్యవర్తిద్వారా ఏమని తెలియజేస్తానంటే—

మీరు ఏవిధమైన అడ్డుమాటా—చెప్పకుండా— నాకోడలిని మంచిరోజుచూసి మీకాలూకు బంధువు నొకరినిచ్చి మాయింటికి నెలరోజుల్లోపున పంపితీరాలి. ఆమెవచ్చేటప్పుడు మేము వివాహకాలమందు పెట్టిన అలంకారాదులు తప్ప ఒకనూలుపోగుకూడా

మీ యింటినుండి లేకుండమ. ఆపైన వారికీ జీవితంలో మీ యింటికి పంపడమనేది ఉండదు. ఇది మీకిష్టము కానిచో స్పష్టంగా చెప్పేయ్యాలి"

ఆ సత్యానందంగారు చెప్పిన ఆమాటలు దేశికునికీ కొడుకత్తారింటికి వచ్చాడు. ఆయన యీసంగతి విశ్వంకుడికీ— విశ్వేశ్వరునికి చెప్పారు. వారేమేమో అన్నారు. ... ఒంటరిగాను— అందరిలోను, పిలిచి చాలా సంగతులు బోధించాడు.

శేఖరంగారు ఆమధ్యవర్తి మీదమండిపడి నానా బూతులూ తిట్టాడు. కూతురు అడ్డగించుకుంది. మధ్యవర్తి తుదివరకూ ... కొట్టుద్దామని ... పోనగదనిగిరుక్కొనలేచి పోబోతున్నాడు—

ఆసమయంలో సత్యానందంగారి కోడలు విన కామాక్షి— అయ్యా! ఆయన తొందరమనిషి, మీరుకూడా తొందర పడకండి. ఈఅకారణ వివాదాలవల్ల బాధపడేదాన్ని నేను. కేవలం దానికి తమరాగండి. నాకు కొంచెం ఆలోచించుకోడానికి— అవకాశం ఇవ్వండి. నేనడిగే మాటకు సమాధానమివ్వండి— నాభర్తగారు- మామగారు— అత్తగారు అందరూ కలిసేనా ఈమాటల్ని పంపింది.

అని అడిగింది. ఔనని బదులుచెప్పాడు. తొందర మనిషి, మాతండ్రి, మీరేమీ అనుకోకండి అని ఆయన్ని బుజ్జగించింది.

వెంటనే కామాక్షి తలిదండ్రుల నిద్దర్నీ పిలిచింది. నేను అగ్నిసాక్షిగా పెండ్లాడిన భర్తనువదలి మీయింట ఎంతకాలం వుంటాను. ఈవివాదం రాకపోయినప్పటికీ నేడో రేపో వెళ్లేదాన్నే గదా, ఆపరిస్థితుల్లో, తిరిగి యిక్కడకు వచ్చే అవకాశం వుంది— ఇప్పుడు లేదు— అంతేగదా భేదం—

ఇప్పుడు నాఅంతట నేను దూరాలోచనచేసి నిశ్చయం పరచుకున్నదేమిటంటే— నేను ఈమధ్యవర్తిగారితో వెంటనే రేపుబయలు

దేరి వారు విధించిన షరతులకు లోబడే వెడతాను. నేను అదృష్ట వంతురాలనైతే- దేవుడు నాపక్షమున్నట్లైతే, తిరిగి యిక్కడకు రాగల ననే ఆశ— నమ్మకం నాకున్నాయి. కనుక వెళ్ళనివ్వండి! ఈ పరి స్థితుల్లో నేనిక్కడుండటం, ధర్మమూ కాదు— సుఖమూ లేదు, పైగా అతినైచ్యము.

అని చెప్పి తలిదండ్రులనొప్పించి మరునాడు సాయంకాలమే మధ్యవర్తి వెంట అత్తవారింటికి వచ్చేసింది.

సత్యానందంగారిభార్య కోడల్ని—ఎంతో ఆప్యాయంగా స్వాగలించుకొని-ఆదరించి-గౌరవించింది.

మామగారు కోడల్ని క్షేమసమాచారాలడిగి—ఎన్నో విశేషాలు విడమరిచిచెప్పి—మీాయింట్లోవలెనే యిక్కడకూడా నీయిష్టం వచ్చినట్లు స్వేచ్ఛగావుండమని బోధించాడు.

ఆడబడుచు శ్యామల అత్తవారింటికి కెళ్లేటప్పుడు కామాక్షిని వదలి వెళ్ళలేక వెళ్ళలేక వెళ్ళింది.

భర్త ఆమె తనింటిలో అడుగు పెట్టిననాటినుండీ చాలా ప్రేమగానూ ఆప్యాయంగానూ—చూస్తూ—ఆమె కోరకుండానే ఆమెకు కావలసిన చిన్నవస్తువులైనా—పెద్దవస్తువులైనా తెచ్చిపడేస్తూ సుఖ జీవనంగడుపుతున్నాడు.

పుట్టినకల్లోలాలు పుట్టినట్లుగానే వుంటాయా?

3

'ఏమండోయి వీధిలో ఎవరో [illegible] — అతను వచ్చాడేమో చూడండీ—

“క్షేపిచ్చినాని ఉత్తరం రాసి రెండువారాలయింది — ఇకవస్తా దని నాకు నమ్మకంలేదు—తర్వాత వ్రాసిన ఉత్తరాలకీ సమాధానం లేదు.”

“అలాకాదు — ఇవ్వేళ పొద్దుటినుంచీ కాకికూస్తోంది”

“నీచాదస్తమేనీది”

“అమ్మాయీ—వీధిలో బండాగిం దెవరయినా రంగమ్మ గారింటికొచ్చారో—లేకపోతే మనింటికే వచ్చారో చూడమ్మా!

అందిరాధ తల్లికూతురుతో —జబలో ముడుచుకుంటూన్న మల్లెపూల చెండు—చేత్తో బట్టుకొని — రాధాకృష్ణనాటకము చంకలో బెట్టుకొని పైటచెరగుని జారిపోకుచ్చెళ్ళు ఎడంచేత్తో పైకెత్తి పట్టుకొని తటాలునవచ్చి వీధితలుపుతీసి నుంచునాగి—బండి ఆసామీని బండిలో ఎవరొచ్చారోయి! ఎవరింటికొచ్చారు—అని అడుగుతోంది.

ఆ దేనమయానికి తనయింటివరకు నడవలేకుండా దేకిపోతూన్న భిక్షుకుని చేతిలో వేడివాగాన్ని వడేసే యువకుణ్ని చూచింది. రాధ వివాహమై రెండేండ్లు కావచ్చింది—అయితే ఏ రెండుమూర్లో భర్తనుచూసింది—సంవత్సరాన్నుంచి అసలే చూడలేదు—ఆనవాలు పట్టలేకపోయి—అలాగే నిలబడి చూస్తోంది—

‘అతడు బండిని సమీపించాడు—బండివాడు రాధతో ఏరేనమ్మా వచ్చింది—మీ యింటికేనంట’ అని చెపుతున్నాడు.

నీలకంఠశాస్త్రి — నేనా బిచ్చగాడి కేవయినా యిద్దామని దిగాను సామానుదింపి తలుపుతీయించి యింట్లో పెట్టించకుండా — అలాగే చూస్తున్నావు.”

ఆ అమ్మాయి ఎవరింటికొచ్చారని అడిగితే సమాధానం చెప్తూ ఉన్నానండీ!”

అప్పుడే నీలకంఠశాస్త్రి వీధిగుమ్మంవైపు చూశాను. వెంటనే ఆ మొక్కలి [illegible] చేయి కెళ్ళి [illegible] ఆజ్ఞ చేసింది—

ఆ సంజ్ఞ తల్లి గ్రహించి [illegible]. ఆ తర్వాత వెంటనే వీధిలోకొచ్చేసరికి బండీ [illegible] నీలకంఠశాస్త్రి.

'ఏమోయ్—అంతా క్షేమమా?'

'[illegible] క్షేమమే నండీ'

'[illegible]—చేతులు [illegible] పెట్టి—అదీ'

'మీరా పెట్టడం ధర్మం [illegible]'

'నను పట్టుకొస్తాను—[illegible]లేదు'

[illegible] తాలూకు [illegible] పెట్టించాను. అత్తగారు [illegible] కాళ్ళు [illegible] నీళ్ళిచ్చింది. దాహమిచ్చింది—[illegible] భోజనం చేస్తుం[illegible].

"[illegible]! నేను [illegible] భోజనం చేసి [illegible] లేకాను [illegible] భోజనం చేయనం"

'[illegible]'

"[illegible]—[illegible]లేదు"

"[illegible] వచ్చిందెప్పుడు?"

"మొన్న సాయంకాలానికి వచ్చాను"

"[illegible]—రెండు [illegible]"

"నేను [illegible] వదిలించుకు[illegible] — [illegible] రం వదలడంలేదు'

'ఏం కారణము?'

"నా పరీక్షసంగతి గెజెట్టులో ప్రకటమయ్యాడే మీకు వ్రాశాను. ఆరోజే మా శుభలేఖ చేరింది. తిరిగి మీకు జాబు వ్రాసానని జ్ఞాపకం-ఆజాబు వ్రాస్తూంటే మా కాలేజీ ప్రిన్సిపాలు- మహామహోపాధ్యాయుడని బిరుదందిన ఓరయవు గారూ కలిసి నా బహుకొద్దిపాటి నన్నే మెచ్చుకుంటూ పొగిడారు- చివరకు వెళ్ళిపోతూ—కాలేజీ నీకు సన్మానం చేయ నిశ్చయించింది కాబట్టి నీవప్పుడే వూరు వదలకూడదని చెప్పి పోయారు—

మరునాడే మా కాలేజీలో సన్మానం జరిగింది—విజయనగరం మహారాజా వారు కాలేజీపక్షాన సభజరిపి- ఓ మెడలు— ఇచ్చారు— రాజాగారు ప్రత్యేకం ఒకటిచ్చారు—ఆ మర్నాడు ఇంగ్లీషు కాలేజీలో జరిగింది—

తరువాత ఆంధ్రమహాసభ వారు—స్త్రీల కళాశాల— స్త్రీసమాజము—ఆంధ్రవిద్యాపరిషత్తు పిదప ఉపాధ్యాయ ప్రతినిధి పరిషత్తు వారు క్రమంగా జరిపారు. ఎవరికి కాదని చెప్పను?

"అలా చెప్పడం మర్యాద కాదు!"

అక్కడికీ కాకినాడ రాలేనన్నాను. రేపే మా ఊరిలో స్త్రీల సంస్కృత కళాశాల వారు ఆహ్వానించారు. శరీరంలో అనారోగ్యం కలుగుతుందేమోనని—నెల్లూరు ప్రజలు వాయిదా వేయించాను— తుని హైస్కూలు వారు తరువాత పిల్చారు-

ఈ కారణాలవల్ల అన్నరోజులు రాలేకపోయాను. క్షమించండి అన్నాడు శాస్త్రి.

"మరొకవిధంగా నేనడగడం లేదు—నువ్వు రావడం మాకొరకే గాని మరొకటి కాదు"

'రావడానికేముండీ- ఇక అంతా తీరిక దొరికినప్పుడు వస్తా' చెప్పాను"

“ఈచదివిందిచాలదూ- ఇంకా యెందుకు?”

“అలాఅనకండి—ఇంగ్లీషులో గ్రాడ్యుయేట్-అనిపించుకోవాలనుంది-ఇక నేమీ కోరిక లేదు- అప్పుడు మనమూ మనుష్యులమే అనుకోవచ్చు’

“శరీరారోగ్యం చెడుతుందని”

“జాగ్రత్తగానే నడుపుకోవాలి”

“మళ్ళీవిజయనగరం వెళ్ళాలా?”

“వారిస్తామన్న ఉద్యోగానికి ఒప్పుకుంటే వెళ్ళాలి”

“ఏఉద్యోగమిస్తామన్నారు”

‘ఆ కాలేజీలో నే ఒకపండితుడుగా’

“వేతనమెంతవుంటుంది.

“ఏబదికిమించదు”

‘మీయుద్దేశమేమిటి?”

‘ఉద్యోగం గౌరవప్రదమైనదే- చదువుకున్న చదువు- సార్థకమయ్యేదే ఎంతమందో మనచేతులో–నలిగి వెడతారు—కాని యిక మనం ఇలాగేవుండాలిగాని పుస్తకంముట్టవీలుండదు—అంచేత ఇంకా ఏమాటా చెప్పలేనన్నాను”

‘ప్రిమోషనుండదా?’

“ఉండకేం—జీవితం చాలించేలోపున వందకు దాటదు”

“ఏం—ప్రవేశించండి”

‘అంతకన్నా మంచిదే మదరాసులోవుంది—దరఖాస్తుపెడితే వ్యర్థంగాబోదు—కాని నాపరీక్షాఫలితాన్నిబట్టి వాళ్లేపిలవాలనట”

‘ఏమిటాఉద్యోగం”

“మదరాసు యూనివర్సిటీలో నాలుగుభాషలకు రిసెర్చి చెయ్యడం”

“రీడరుషిప్పా అన్నమాట”

“ఎంతయిస్తారు?”

‘నాలుగువందల డిల్లర యిస్తారు.’

‘బాగానేవుంటుంది. ఇంగ్లీషుభాష బాగా అభివృద్ధిచెయ్యొచ్చు’

‘అక్కడికిపోతే అలాంటి అవకాశాలు వందలాదుంటాయి. దరఖాస్తు పెట్టలేదు.”

‘పెట్టిచూడండి’

‘ఏడి తేవస్తుంది— రెండు యూనివర్శిటీల్లోను ఎవడూ లేడు. వాళ్ళుపిలిస్తే ఉన్నంతగౌరవం- మనంత మనమడిగితే లేదు.”

“స్నానం చేస్తారా?”

“సాయంకాలమే చేస్తాను”

‘ఫలహారం కానివ్వండి.”

‘ఇప్పినాకు అవసరంలేదండి?’

‘మొహమాటపడకూడదు.’

‘నాజన్మకే లేదు.’

“కానివ్వండి- ఎంతమాత్రం- కొంచెమేగా?”

‘కొంతతగ్గించండి’

యని యత్తగారివైపు చూచాడు. ఆమెకూడా ఫరవాలేదు, కానియ్యండంది. అల్లుడూ- మామా- మాట్లాడుతూనే అన్నీకాళీ చేసారు. ఇంతలోనే రాధ తమలపాకుల పళ్లెం పట్టుకొచ్చి ప్రక్కగాపెట్టి పక్కవాటుగా వెళ్ళిపోయింది?

నీలకంఠశాస్త్రి మామగారున్నారన్నా యిదేనా లేకుండా రాధవైపు నిదానంగా చూచాడు. తాంబూలం వేసుకోమన్నాడు. మామగారు.

మీరు వేసుకోవున్నారనీ, వేసుకుంటున్నారనీ, మూర్ఖత్వం బాగుండదనీ, వేస్తున్నారు. దీనికి [illegible] వాళ్ళకి [illegible] చెప్పలేదే.

'చేసికొన్నా ఓపిక యిటుండవలసిందే'

"నిజమే. అందుకే— 'అతిథ్యం [illegible] వద్దనకు' [illegible] శాసించారు.

మంత్రశాసనాలు కేవలం నిమిత్తం [illegible], [illegible]లూ—'

'ఆలాగంటే నేనొప్పుకోను శాస్త్రాలు, శాసనాలు మనం విధించకూడదు. ఆచరించేవాళ్ళు వాళ్ళ [illegible] గమనించాలి. చేతనైతే పాటించాలి. ఇంకా తెలియకుంటే— [illegible] వదిలెయ్యాలి,

'అంతే ఓపిక వుండద్దూ'

"ఆమాట నిజం'

"భోజనం చేతామా— చేస్తున్నారా [illegible]'

"పంపు దగ్గరకు వెళతాను'

వద్దు, ఉష్ణోదకం చెయ్యండి"

అలాగే కానివ్వండి- మీరూ చేస్తారా?

నేనూ చేస్తాను, మీకేమైన జపముందేమో [illegible]"

'ఆలాటి చాదస్తాలు లేవు, ఏదో మాత్రం—"

'అదే యీరోజుల్లో సముచితం—"

'జాబు దగ్గరికి లోకం లొంగుతుందా! లొంగితే చెడిపోతుందా?

పిదప భోజనాలు సాగించారు మాట్లాడుతూ జల్లుతూ తుళ్ళుతూ తుష్టుభోజనాలు కుట్టుకున్నారు. సాగడివిన్నారంటలో భోజనం చేస్తూ దానికేమీ పెట్టనవసరం లేదు రాధ. భోజనం కాగానే [illegible]మా [illegible]ల్లుతూ ఏదో గోష్ఠి మొదలెట్టారు. రాధ నాదగ్గరికి [illegible] [illegible] చిలకలు పళ్ళెంలో వుంచి వెళ్ళిపోయింది.

ఏమండీ! యీ ఉద్యోగవిషయంలో నాన్నగారేమంటారు?

ఆయనకేమీ అభ్యంతరం లేదు, అమ్మాయ్! నీవు బుద్ధిమంతురాలవయ్యావు. చదువుకున్న విద్య పదిమందిలో పడి సార్థకమయ్యేలాగ చూడమన్నారు'

"ఇదీ న్యాయమేగా?'

నేనూ అంగీకరిస్తానుగాని ఆ మార్గానపోతే ఈరోజుల్లో సంసారం సుఖంగా నడవడం కష్టమండీ'

'అదీ నిజమేగాని—సంసారం నడపడానికి గౌరవజీవనం సాగించడం ధర్మమే"

'తల్లిదండ్రులిలా పెద్దలయ్యారు-ఇంతవరకు నావలన ఏ సహాయం ఆశించలేదు - వారిని వృద్ధాప్యంలో - అందరితో పాటైనా చూడాలిగదా!"

"తప్పకుండా చూడాలి—అదీగాక సంసారభారంకూడా మీద కురుకుతున్నదిగదా!"

'అప్పుడే మీద పడదామని మీ ఆశయమా"

"శీఘ్రస్య శీఘ్రమన్నారు పెద్దలు"

"ఇప్పుడంత తొందరేమొచ్చిందండీ'

"ఇంకా కొంతకాలం ఆగుదామనా?'

'ఏదీ- మొన్ననేకదండీ మీ అమ్మాయి ఈడేరింది. అధమపక్షం ఒకయేడాదైనా ఆపరిస్థితుల్లో ఉంచకపోతే శరీరదార్ఢ్యం సన్నగిల్లుతుందని నా ఆశయము-శాస్త్రవాదమూకూడాను"

"మీ అత్తగారప్పుడే తొందరచేస్తోంది'

"అలాగా'

'చాదస్తంకదండీ! వారమ్మాయిని చూడండి - వీరికోడల్ని చూడండి అని మొదలెడుతుంది- కాకపోయినా నేనుకూడా అదే అభిప్రాయంలో వున్నాను."

"మీకెక్కడికీ ఉద్దేశమంటే కాదన్నండి! కాని ఎప్పుడైనా ఒకచోట వృత్తి స్థిరపడింది కాదా!"

"స్థిరపడతుంది—దానికేమి మీబోట్లు స్థిరపడడానికేమి అడ్డు"

"అలా అనకండి—ఎవ్వరైనా కొంచెం పెద్దమొత్తుకు వెడదామంటే పోకచవలిరా, ఎన్నిపట్టాలున్నా, శిక్షణను వగ్గి ఉపనికి రావడంలేదు."

"ఆమాటా నిజమే"

'నిజమని మెల్లగా అంటున్నారా, మన యూనివర్సిటీలో వున్న రీడరుషిప్పుకు చాలామంది యత్నిస్తున్నారు'

"వారు నిర్ణయించిన క్వాలిఫికేషన్సు ఉండవద్దా!"

"యూనివర్సిటీ న్యాయమార్గానపోతే, నాకే యివ్వాలి అయితే అదో అరవవాడికివ్వడంకోసమే ఏర్పాట్లు జరుగుతున్నాయంట'

'తెనుగురీడరుషిప్పు అరవలకా యివ్వడం?'

'అతడైనా వారు నిర్ణయించిన సూత్రాల కర్హుడు గదా—మన తెనుగువాళ్ళని వద్దన్నందుకు చెప్పదండి మనవాళ్ళు చూపుతున్న అదే కారణం'

"అన్నివిషయాలలోను అంతే, ఎంతగోలచేస్తున్నా అరవ డిపార్టుమెంటుల్లోను వాళ్ళే పెద్దఉద్యోగాలలో ఉండి అరవలకే పంచుతున్నారు."

"అదీ కాకుండా మా కాలేజీలో తెనుగు ప్రొఫెసరుగావుండిన మా గురువుగారు కూడా దరఖాస్తు చేసి యత్నిస్తున్నారు."

'ఆయన సమర్థుడేనా!'

"అసమర్థుడు కాడు కాని, యూనివర్సిటీ క్వాలిఫికేషన్సు లేవు"

"ఎలా యిస్తారు!"

“అలా తోసేవని ఎవ్వరనే వాడేనా’

‘యూనివర్శిటీ గౌరవనీయ సంస్థకదా— ఇల్లాంటి అన్యాయాలు చేస్తుందా?”

‘జాతిమతాభిమానాల ముందు క్వాలిఫికేషన్సు పనిచేస్తాయా!’

“పోనీ ఛాన్సు వదిలేస్తే మంచిదేమో!”

‘నా అంతట నేను కోల్పోవడం నాకు ఇష్టం లేదు”

“పొద్దుపోయింది— పడుకుందాం’

మర్నాడు ఉదయాన లేచేసరికి రాధ అప్పుడే భర్త గది గుమ్మం దగ్గర దంతధావనానికి నీళ్ళచెంబు ఉంచుతోంది. శాస్త్రి అప్పుడే లేచాడు-శరీర వ్యాయామాలకోసం - పాత వాటుకాబోలు దండీలు తీస్తున్నాడు. రాధ ద్వారబంధం పట్టుకుని లోపలకు తొంగిచూసింది మనిషి అలికిడి తగిలి అతను వెనుదిరిగిచూసేసరికి రాధ గిఱుక్కున పరిగెత్తుకుపోయింది.

నీలకంఠం రాధ తొందరగా వెడుతుంటే నిలబడి వంటింటిలో కెళ్లేవరకు చూస్తున్నాడు. అంటుబల్లి—వాకిలి మీద ... కున్న పూలచెండు—నెత్తి పీఠిపై కనుపించే ఆమె నెన్నడుము... అతని దృష్టిలో నా— ... ఎంతో కాలం వరం తెచ్చిపెట్టాయి.

“ఆహా! ఏమి సొగసు—అచ్చమైన తెలుగుదనం—అనుకున్నాడు”

రాధ కాఫీ తయారుచేస్తోంది. అన్నపూర్ణమ్మగారు కేసరో ఫలహారం తయారుచేస్తోంది. కాఫీ టిఫిను తయారుచేసి అత్తగారు స్నానం చేయ్యడానికి నీళ్ళు తోడమంటోంది”

‘సహాయ్యం తోడవే’

“ఇంత సిగ్గయితే ఎలాగ?’

‘నాకేం—సంతోషావకాశం కాలేదు”

‘లేచారా—!”

"ఆ! శరీరవ్యాయామం చేస్తున్నాగా. ఈపాటికి దంతధావన పూర్తి అవుతుందేమో'

"కూచివచ్చి నీళ్లుతోడు"

"తోడివస్తాను'

"వచ్చేస్తే ఎలాగా!"

'ఏంచెయ్యమంటావు"

తువాలు—సబ్బుబిళ్ళ ఇయ్యి—కాస్త వీపు రుద్దాలి గా!"

'నేనసలు నీళ్లేతోడ నలాగైతే'

"తప్పులేదమ్మా! నీళ్ళుతోడి రా!"

'అలాగే'

అంటూ రాధస్నానాలగదిలో నీరు తోడుతోంది. నీలకంఠం మామగారు స్నానానికెళ్లమనడం తోనే ఆగదిలోకి వెళ్ళడానికి తలుపుతీసాడు. రాధ అక్కడున్నదని తెలియకపోయింది- చటుక్కున లోపలున్నట్లు గుర్తించి బయట ఆగాడు—

లోపల రాధ—బయట నీలకంఠం—

అలా కొంతసేపని ఉంటారు. ఆమె యువతులలోకొస్తే లోపలకు వెడదామని అతడు, అతనుపక్కకొత్తిగిలితే వెడదామని ఆమె—

'వెళ్ళవచ్చును—అన్నాడు నీలకంఠం- రాధ నక్కినక్కి తొంగి తొంగిచూస్తూ పరిక్కవాటుగా నుంచున్న శాస్త్రికేసి ఓ మారు 19గంటచూచి లోపలికెళ్ళింది—తువాలు—సబ్బుబిళ్ళా తేవడానికి-

"అన్నపూర్ణమ్మ నీళ్ళుతోడావమ్మా" అడిగింది కూతుర్ని

"తోడాను-తువాలూ-సబ్బూ-ఇవ్వాలేను'

'ఇచ్చిరా వెళ్ళు'

తల్లి అలాగనడం తోటే రాధతువాలూ-నబ్బుపెట్టి - పట్టుకుని బాతురూముదగ్గరకెళ్ళింది-కబుర్లు వేసున్నది కొంచెంతొలితలువు మీద గొట్టింది. నీలకంఠం గెణతీపాడు రాధపక్క వాటుగావుండి—

'చన్నీళ్ళ కాపలెనా' అంది.

'కావలసియేయున్నది' అన్నాడు శాస్త్రి.

చిన్నబిందెతో నీరుపట్టుకొని బాతురూములోకెళ్ళింది. నీళ్ళు తోలిపింది-తువాలు-నబ్బుపెట్టి-అక్కడవుంచింది—

"దేవిగారిదర్శన మిప్పటికయింది"-

అని నీలకంఠం అనడంతోటే—రాధ ఒక్కసారి మొగమెత్తి అతనివైపుచూసి వెంబనేతలొంచుకొనిబయటకొస్తూంది. నీలకంఠం

'పునర్దర్శనం...అసన్నాడు మెల్లిగా"

'అవకాశం కలిగినప్పుడు"

ఆమాట వినేసరికి విభ్రాంతుడయ్యాడు— ఆకోయిలకంఠం—అతనిహృదయంలోవున్న విరక్తిభావాన్ని ఛేదించి — రసప్రేరేపణ చేసింది—ఆక్షణంనుంచీ ఆతడు మనసులో ఇటువంటిఅర్ధాంగి తరుణవయస్సులో దరినున్నవాడు ధన్యుడుకాడా—అనుకునేవాడు — ఆమె నిరంతరము తనతోడుటనుంటే బాగుండుననుకునేవాడు——,

తరుణవయస్కులైన యువతీయువకుల మనోభావములాయలాగు ఊహాతీతములుగదా!

౩

రాధ సమాధానిన [illegible] తో . [illegible] తో — కృష్ణ మీద రాను వెళ్ళిపోయి [illegible] పాత్రి తాన్ని గుర్తు తెలపోనా [illegible]

అమరుకాడే సరిగ్గా స్నా[illegible] రోజు [illegible] రామయ్య గారు వచ్చారు, ఆయన అచ్యుతాంగు [illegible] మొరిగినా [illegible] — ఎంతో ఘనం గా స్నానం [illegible] వంచేశా [illegible] —

రాధ [illegible] కూర్చు[illegible] ఏవేవో ఆలోచనలు మొదలు పెట్టింది—కృష్ణ అంటే నాకి [illegible] మూ, [illegible] మూ, మెం దుకు కలిగింది — [illegible] మూ [illegible] — [illegible] నేను ఒకనికి [illegible] ధాంగి [illegible] ! కృష్ణ [illegible] సంబంధమేమిటి?

[illegible]! సంబంధ [illegible] —తేకేమి [illegible] మేంత్ర [illegible] అంతేగక బాల్యస్నేహితు — ఇద్దర [illegible] — మొన్న మొన్నటిదా [illegible] — [illegible] — [illegible] చదవ [illegible] పోంగా - అ [illegible] — ఒక మంచం మీద [illegible] —

[illegible] —

అనురాగ [illegible] వలమగా [illegible] వచ్చు [illegible] ?—

అలా మారినంత [illegible] నేను పొరబడు తున్నాను. [illegible] కలిపిస్తోంది. అధర్మమేమోనని కూడా అని పిస్తోంది — [illegible] కట్టిన భర్త దైవమని [illegible] పెద్దలు - [illegible] సేవే సతీధర్మమన్నారు—

ఇప్పుడు మాత్రం సతీధర్మానికి [illegible] వచ్చింది - లోపం రాలేదా? అగ్నిసాక్షిగా వివాహమాడిన భర్త వుండగా, నాకు కృష్ణ

మీద అనురాగం కలిసిడం తో సంగాగే కలిపిస్తోంది - ప్రేమకింద మారడం గొప్ప గొప్పమే మో!—

ఇప్పుడు నేను వ్యక్తం చేయలేకున్నాను. ఇప్పుడు నాకు తేలేసినా నన్ను తత ... తే ఎంతో బాగుంది! అలాంటప్పుడు నాకు కృష్ణమీద కలిగిన ప్రేమాభిమానాలు స్వార్థం లేకడా—వ్యర్థపు ప్రీతి నాకెట్లా కలిగింది—

ఆనాడు నేను కృష్ణతో సంసాలాపం—ఇప్పుడు నాకు తన్నా నానే కలిపిస్తోంది—అన్నీ నించేత అతనిమీదనుండే అనురాగంచేత ...

అయితే ఆ దివ్యమూర్తిని ...—ఎవరూ చూడకపోయినా సర్వాంతర్యామియైన భగవంతుడు చూడటం లేదా? దీని కేమైనా ప్రాయశ్చిత్తం ఉందా? నాకు తెలియదే—ఎవరినడగను అమ్మతో చెప్పనా—చెపితే చెప్పలేను ...—

చేసినపాపం చెప్తే పోతుందంటారు పెద్దలు — అలా చెప్పేస్తే గౌరవం ఉంటుందా?—ఉండదు ... వాస్తవము — కలనందు ... నన్ను మనుషులవలె ప్రేమతో చూస్తారా...చూడరు.

ఇప్పుడు కర్తవ్యమేమిటి? సంన్యాసం ... నన్ను కృష్ణ పేరు తలపెట్టకూడదు— ... అలా ఎంతకాలం మనస్సును బిగపట్టి ఉంచగలను? ... ఎదు కనుపిస్తే మనస్సు నశించిపోతుందా? ఏం చేయను.

అది నాలో సనుంది—కృష్ణ నామమంత్రం ... ఇప్పుడు మాత్రమే— ... మనఃపూర్వకంగా సేవించటమే భారతీయ ... ముఖ్య కర్తవ్యం - దీనతనంచే చేసిన అనాచారాన్ని భగవంతుడు సైరించగలడని నాకు నమ్మకముంది—

కృష్ణా! [illegible] మనస్సులో హృదయంలో [illegible] భర్త సన్నిధానమునందు నీవు నాకు అబ్బుదప్పగా [illegible] మనస్సు నా మొదటపడక— నిమిడనున్న [illegible] తెలుపుకొని నేను ఉత్తమసతీత్వాన్ని పొందుతున్నాను— [illegible]'

నీకంటె నాభర్త యేమన్నా [illegible] నుడు— జ్ఞాన-బుద్ధిమంతుడు—వీలివంతుడు—[illegible]

అని జగంబు ఘోషిస్తూ [illegible] నాడవు, అతిశయంకన్న పూజ్యభా[illegible] —

అని ఓసిళ్ళ [illegible] వచ్చింది. [illegible] గోడల్ని దాటనున్నాడు. ఆ మోకరింపుములోని [illegible] అనురాగా యౌవనసుధా మాధుర్యం తాండవిస్తోంది. [illegible] — ఉవ్వెత్తు ఘ్ఘ్రాయుతోంది.

నీలకంఠం గదిలో [illegible] —కిటికీ లోంచి అతని ఒడిలో కిపడింది. నగంనగం నిద్ర మత్తు ప్రాణాలు చెరు.

ఇవి కొత్తడీ కెలావచ్చింది! ఎవరు [illegible] రాధకెంత సాహసంవుందా? స్త్రీకి సాహసం [illegible] ఇది కేవలం సాహసకార్యం మాత్రమేకాదు ఇంతా [illegible] అంచేతనగముమిడిన యీ [illegible] యీ చెండు [illegible] నేలవక [illegible] —[illegible] కోరుతున్నదిలాబోలు—

అనుకుంటూనే ఆ [illegible] తీసి ఆఘ్రాణించాడు. ఆను [illegible] తగం [illegible] ప్రాణాలో [illegible] మాధవుడయ్యాడు—

ఆకస్మికంగా ఆమెకు యివ్వాలనిలేచి గది బయటకు రాబోయాడు. బైటనో బ్బనో—తాళమో వేసి బడుంది.

రాధాదేవి నన్ను తన హృదయాంతరాళంలో బంధించానని చెప్పడంకోసం కాబోలు తనగదిలో బంధించింది—

అనుకుంటూ కిటికీ లోంచి చూచాడు. ఆమె తలుపు దగ్గరగానే చిరునవ్వు నవ్వులో నిలబడింది— ఎవరేనా ఉంటే యింకా పనిచేస్తుందా? చెయ్యదు-ఇప్పుడు నీలకంఠశాస్త్రి పాండిత్యాన్ని కొంచెం రుచిచూపించాలి రాధకు—

రాధా! ఇందున్నవాడు మాధవుడు కాడు. నీలకంఠుడు- ఐతే నీవిందు బంధించటంలోనే నను మాధవుణ్ణే అనుకున్నావు. తలుపు తియ్యి—ఈబంధంలోంచి తప్పుకుపోవాలనికాదు—

మాధవుడైనా—నీలకంఠుడైనా —రాధాబంధితుడై తప్పించుకోగలడా?

అని గొంతెత్తి పిలువగా రాధ నింపాదిగా తలుపుతీసి గుమ్మం చాటుకు తప్పుకుంది, నీలకంఠం రాధకై వెదికాడు. కనుపించలేదు. ఇంట్లో ఎవరూకూడా కనిపించలేదు—

తిరిగి తనగదిలోకొచ్చి మంచంమీద పడుండి కాలుమీద కాలువేసి ఆడిస్తూ- ఏదో తూగురాగం తియ్యబోతున్నాడు—

రాధ ఫలహారపళ్ళెంతో లోపల ప్రవేశించింది. తీసికోండి అంది—

"నాకక్కరలేదు"

'కోపంవచ్చిందా"

'ఎవరిమీద"

"రాధమీద"

"ఎందుకు?"

"బంధించినందుకు"

"బంధించడంలో నీఉద్దేశం నేను గ్రహించాను"

"పండితులుగనుక"

"నిజమే, మూర్ఖులైతే ఎలా గ్రహించగలుగుతారు"

"ఫలహారం చెయ్యాండి"

"ఇద్దరమూ కలిసి"

"నాకు వేరుగా వుంది"

"ఇదంతా నాకక్కరలేదు—ఉభయులమూ సేవిద్దాం"

"నాకు వద్దన్నాను గా"

"నీవు తీసికోకపోతే ఇక్కడ నేనూ తీసికోను"

"పండితులుకూడా మూర్ఖవాగం చేస్తారా?"

"ఇది మూఢత్వం కాదు—రసికత్వం"

"రసికత్వం నాబోటి అబలలకెలా తెలుసును?"

"సాహచర్యంచేత అంతికీ పట్టుబడకపోతే నేర్పుతాం"

"ఇప్పుడు నేర్పుకోవడమా?"

"నేర్పుకోవద్దామరి"

"అరసయ్యేళ్ళొచ్చింతర్వాత చదువుకోక మన్నుగొట్టుగుంటానా" అన్నట్లుంది.

"అది చదువుసంగతి—ఇది రసికత్వం"

"రసపిపాసకు గురుశుశ్రూష చెయ్యాలా"

"గురుశుశ్రూష కాదు—భర్తృశుశ్రూష"

"ఆపరీక్షలో ప్యాసయితే బిరుదులిస్తారా?"

"ఎందుకియ్యరు—ఒక్కొక్కరాత్రి కొక్కొక్కబిరుదు"

"ఎంతకాలం శుశ్రూష చెయ్యాలి"

“రాత్రిత్రయాలు (మూడు రాత్రులు)'

“ఏప్రారంభించడం'

‘ఒకశోభనమైన (శుభప్రదమైన) రోజు.'

‘అదెంతకాలంలో వదు నమంది'

“ఒకపక్షంరోజుల బాలా”

“శుభస్యశీఘ్రం' —ఔ నన్నా... ఏమో అనిఅంటూ కే పెద్దలు”

‘పెద్దలతో దీనికి సంబంధంలేదు'

అంటూ రాధ ముఖంలోకి దృష్టిసారించి—కలవరించి—దేవి గారు ఇలా తల్పించుకొని మాట్లాడరా?

‘ఆజ్ఞాబద్ధుణ్ణై”

‘ఇటువచ్చి ప్రక్కగా కూర్చుండుము.

‘అంటకాదుగా”

‘మహాదోషమా”

‘కాదు కాదు—దివాభీతిచే'

‘నిశి నుండ భేదమా?,

‘పండితపాత్రులతో మాటలాడగలరూ?'

‘ఇందు కానివారెవ్వరు?'

“అతిశయోక్తి”

“కాదు—లోకోక్తియే'

అని సంభాషిస్తూ రాధ పగని ముఖావంప్పున్ను- గంభీర భావాన్ని-హృదయంలోదూరి శోధిస్తూన్నట్టుగా పశ్చిక కటాక్షవీక్షణము లతనిపై ప్రసరింపజేస్తూ ఉంది.

నీలకంఠం అనుభవరసికుడు కాకపోయినా—రసికత్వం జీర్ణం చేసికొన్న మహారసికుడు. రాధ ఏకాంతముగా—నిర్భయంగా—

తనతోచేసే ప్రసంగాన్నిబట్టి—ఆమె పురుష హృదయగర్వాన్ని—కహకహ లాడుతోందని గ్రహించాడు.

అంతలో బాల సహాయమ్మునవచ్చే వేళయింది—బయటకుపోతాను అనుగ్రహించుమని—ఆ మాటే శాస్త్రి తొందరలేదు—ఇది మీకు చెడ్డపని కాదు—రహస్యంకాదు—ఇందు పెద్ద పనివుంది—నన్ను దేహించవలసినది లేదు. అని అనవసరంగా వేడుకొంటూ ఆమెను వదలకుండా బలవంతంగా గాకుండా—సున్నితంగా—దగ్గరకు తీసుకొన్నాడు—

అతని ప్రవర్తనపై తమాషాగా నూతనవల్లి భావాలు పొందింది. ఒక్కసారి ఆమె ఇరువురును మేతిలో—ముఖముఖం కలిపి ఇంత విద్యాంసులందు వెల్లువిరిసి ఆ ఆశ్చర్యాంబుధిలో మునిగి తేలుతున్నారు.

నిన్ను పురుషుడనే ఆగను మంచివ్యక్తివని ఇప్పుడే తెలుసుకొన్నాను. నిను రేపు—లేక—ఎప్పుడు—మాయింటికి కేగెదను. మీ తండ్రిగారి వద్ద సమ్మతి కోరుతాను. ఇప్పుడు ఆగడవు కోరుటుత్తమము గాదు అంటాడు. మనము అంగీకరించుట ఆ మొదటి రాత్రే.

ఇదే—ఒక్క కొంచెము బలము—ఒక్క అధరపీయూష పానము—ఒక్క గాఢపరిష్వంగము—

అంటూ మంచము మీద నుండి దిగి ఆమెను వదలుగా తాను తూ వదలుగా కౌగిలించి చెక్కిలి మీద ఒక ముద్దు—అధరోష్ఠము ను ఒకమారు తగిలీతగలకుండగ ముద్దుగొన్నాడు—

ఆమె ఒడలు తెలియని మైకములో తన చేతులనాతని వక్షము పై నిడి వాత్తుకొని—ముద్దిడి—పెదవులు పుచ్చుకొని ఒకనవనవ వెళ్ళిపోతలుపు తెరచింది—

అన్నపూర్ణమ్మగారు నడుము జవజవలాడుచు—చెక్కిళ్ళనుండి చెమటబిందువులు రాలుచూ—కాళ్ళగజ్జెలు ఘల్లుఘల్లుమన తాండవ మాడుచుండ నాన్నెరమ్మా[illegible]—

'మీరిద్దరేనా యిటువంటి—[illegible]పులు [illegible]ంచుకొను—



౨

"ఈ ప్రయాణము పండగకేనా యేమిటి?'

'పండక్కి కేముందండీ—ఇంటికెళ్ళిపోవాలా'

'అంతత్వరేం—నాలుగురోజులుండి వెళ్ళవచ్చును'

'తొందరపనులేవీ లేవుగాని—పదిరోజులైపోయింది గదండీ'

'అయితే యింక ఉండడంతప్పా!'

"తప్పనికాదు—ఎన్నాళ్ళున్నా తప్పదుకదా'

"ఎప్పుడొచ్చినా—ఎప్పుడొచ్చినా— ఇదేకదా రావటానికైనా మొదలు'

'ఇదే మొదలా—ఇది నాలుగోసారి'

'రాత్రిరావటం—పొద్దుట ప్రయాణం—అంతేగా'

'మీరు మాసాంతరబడి ఉండమంటారా—అంతేనా'

'మాసాంతరబడి ఉంచుకోగలరా! పని యేమి లేదుగదా అని'

'అయితే మాత్రం— మీరు కోరడానికూడా న్యాయం వుండాలి'

'అతనికిక్కడేమీ తోచటం లేదు బాబోయ్!"

"తోచకపోవడమేమిటి—హాయిగా వుంది"

"మేమైనా నాలుగురోజులే కోరాం"

"మీరుకోరావచ్చు—నేనుండావచ్చు"

"ఆమాటప్రకారమే నడచుకోవాలి"

"నాకైనా పనులేమీలేవు—అయితే సోమరిపోతులా కూచుండకపోవడం నాకలవాటు.'

"విశ్రాంతితీసుకోడం మీకైనా మంచిదే'

'అంతా విశ్రాంతే—ఇక్కడ శ్రమఏముంది'

'పైకలాఅంటారు"

"రెండుమాటలెప్పుడూ నాకుపనికిరావు. అయితే ఒకదానికలవాటుంది. వెళ్ళాలనిబుద్ధిపుడితే వెంటనే ప్రయాణమే. ఉండాలనిఉంటే పీఠంవెయ్యడమే'

"అది అన్నప్పుడూ సరిపడుతుందా?'

'అన్నప్పుడూఏమిటి?—ఎప్పుడూ సరిపడదు - అన్నప్పుడూ సాగదు."

"నిజమే"

"ఏమండీ! ఈవూళ్లో మంచిసిద్ధాంతి యెవరైనా మీయెరికలో నున్నాడా?'

"ఉన్నారు-మనింటికి దగ్గరగానే"

'ఒక్కమాటు పిలిపించండి"

'కబురంపుతా'

అంటూ నారాయణగారు సిద్ధాంతికి కబురంపితే ఆయన పంచాంగంసహితంగా వచ్చాడు. పరస్పరకుశలవార్తలయ్యాయి.

'నన్నుపిలిపించారేమిటి విశేషం?'

'విశేషమేముంది. ఈయన మాఅల్లుడు — పునస్సంధాన ముహూర్తంఉండాలి అమ్మాయికి"

"ఓ! భేషుగ్గా'

అంటూ పంచాంగం తిరగేసి కళ్ళజోడు సవరించుకొని ఒక టోంమైన ముహూర్తముందండి రేపటిదశమిరోజున—పిల్లరజస్వలానక్షత్రం చెప్పండి—అబ్బాయి జన్మనక్షత్రం చెప్పండి— అబ్బాయిది పూర్వాభాద్ర—అమ్మాయి రజస్వలానక్షత్రం అనూరాధ. జన్మనక్షత్రం—రోహిణి. ముహూర్తం చాలా బాగుంది. ఆరోజున కానిచ్చెయ్యండి. అని సిద్ధాంతిగారు వెళ్ళిపోయారు.

"మీకిష్టమేనా!"

"రైటే! నేను రేపే ప్రయాణంకట్టాలి."

"ఎల్లుండిబయలుదేరి వెళ్ళవచ్చును"

'మీమాట తీసెయ్యను లెండి'

"సంతోషము'

అని మాటలాడుచుండగానే నారాయణగారిల్లిదేనాయని వీధిలో ఎవరినో ప్రశ్నించేమాటలు వింది రాధ. గబగబా సావడీలోనికివెళ్ళి తలుపుతీసింది. పదహారేళ్ళకుర్రాడు నారాయణగారిల్లిదేనా అని అడిగాడు—ఔను ఇదే అని రాధ బదులు చెప్పి—

"మీ కేవూరు?"

'మాది తునండీ'

"నారాయణగారికోసమా!'

'ఇక్కడ మా అన్నగారున్నారు'

అనటంతోటే రాధ తలవంచుకొని లోపలికిపరుగెత్తి తల్లితో అమ్మా! ఎవరోవచ్చారు రావూరంటున్నాడని అంది."

'ఎవరొచ్చారు-ఏరి-?'

'వీధిలోనున్నారు"

"ఏమడిగారు'

'నాన్న పేరుతో ఈయిల్లువారిదేనా అన్నారు."

'ఔను- వారికోసం వచ్చారా' అన్నాను.'

'మా అన్నగారున్నారిక్కడ [illegible]'

అని చెప్పడంతోనే ఆయన వూర్లో [illegible] భర్తను అమ్మాయిని శారదను [illegible] బోలు వచ్చి [illegible] విధంగా వున్నారట. ఆ అమ్మాయి అన్నీ అడిగి [illegible] చెప్పవలసి వచ్చింది. పెళ్ళి లోపలకు రమ్మనండీ అంటే [illegible] అమ్మా-అల్లుడూ కలిసి వీధిలో కెళ్ళారు.'

రాం! విశ్వనాథం—అలా [illegible] వేమిటి?"

"ఇల్లు వీరికివ్వనో కాదో అని తెలియక [illegible] బద్ధాను"

'రండి—లోపలకు రండి'

అని నారాయణగారు అన్నని లోపలకి తీసుకొచ్చారు. క్షేమ సమాచారాలడిగారు. తల్లి ఆజ్ఞ మీద రాధ [illegible] మంచినీరు—తీసికొచ్చి యిచ్చింది.

"భోజనానికి లేవండన్నా [illegible]"

'లేచి భోజనం చేసి [illegible] అన్నాను నీలకంఠశాస్త్రి.'

'అన్నపూర్ణమ్మగారి—[illegible]'

'రాధమాత్రం [illegible] ఆత్రాన్ని—కాని లోపలకు రమ్మని చెప్పలేక [illegible] — ఏమనుకుంటారో అని మనసులో ఆందోళనపడుతోంది తన్ను పలకరించి సమాధానం చెప్పకుండా లోపలికెళ్ళిన అమ్మాయి [illegible] రాధ అని ఆ అబ్బాయికి తెలియదు.'

"అలాగే చేస్తానండీ—అంటూ" సంచిలోనుంచి ఓ కవరు తీసి అన్నగారి చేతికిచ్చాడు. ఆయన ఆ కవరు విప్పి చూచుకున్నాడు. అందులో రెండు సైడు వేసిన కాకితాలూ—ఓ చేతి ఉత్తరం సిరాతో రాసి వున్నాయి. ముందుగా చేవుత్తరం చదువుతున్నాడు. అలా చదువు

తోనే తమ్ముణ్ణి భోజనం చేస్తామని హెచ్చరించాను. అతడే మా తిప్పాహారాలికి మడిగట్టాడు."

నీలకంఠశాస్త్రి చేపుత్తరం చదివిన తర్వాత టైపుచేసిన కాకితాలు రెండూ చదివాడు. మొదటి చేపుత్తరం విజయనగరం సంస్కృత కళాశాల ప్రిన్సిపాలు వ్రాసింది. అందులో నీవు మదరాసు యూనివర్సిటీనుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వచ్చిన రెండు కాకితాలూ—దానిపై నా అభిప్రాయము వ్రాసి పంపాను అనివుంది.

టైపుచేసిన కాకితాల్లో మొదటిది మదరాసు యూనివర్సిటీ వారు నీలకంఠశాస్త్రిని యూనివర్సిటీ రీడరుగా నెలకు 200 లు జీతం మీాద రావలసినదిగా కోరినారు.

రెండవ కాకితం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఛీఫ్ రీడరు తనకిచ్చింది ఉద్యోగం ఖాళీగా ఉన్నదని తాము విశ్వవిద్యాలయం వారికి సిఫారసుచేస్తే వారంగీకరించారనీ - నెలకు ప్రస్తుతం నైజాం నాణెములు 200 లు యిస్తారనీ తమ అనుమతి తెలుపవలసినదనీ వ్రాశాడు.

ఆ కాకితాలను మూడింటిని శాస్త్రి మామగారి చేతికిచ్చి చూడమన్నాడు. నారాయణరావు శాంతంగా చదివి కుర్చీమీాదనుంచి గుభాలున లేచి మీాకోరిక ప్రకారం వారే ఆహ్వానించారు చాలా బాగుంది.

'ఇందులో దేనికి వెళ్ళనుంటారు'

"రెండూ కూడా దూరమే"

'దూరానికేమి డబ్బుంటే గంటలమీాద ప్రయాణం'

"మీాకు దేనికి వెళ్ళాలనుంది"

'మదరాసు యూనివర్సిటీకే వెడతాను"

'ఉస్మానియా తక్కువేమిటి?"

'జీతముతక్కువే—పైగా మదరాసులోవుంటేఎన్నో ప్రావకాలార్జించవచ్చు—అంతేగాక అపూర్వగ్రంధాలయాలున్నాయి రెండు. మనమింకా ఎంతో విజ్ఞానం సంపాదించవచ్చు"

'అయితే అలాగే కానియ్యండి—ఎప్పుడు జాయిన్ కావాలి'

'నెలపైచిల్లరి టయిముంది"

"సరే—అన్నీ కలిసొస్తాయి"

"పెద్దల ఆశీర్వచనఫలితం"

"అదికూడా ముఖ్యంగా వుండవలసిందే'

అని మాటలాడుకుంటూన్న మామాఅల్లుళ్ళ సంభాషణ రాధఓచెవితో ఊకడుతోంది. రెండో చెవితో అన్నపూర్ణమ్మగారడిగినవాటికి సమాధానంచెప్పే మరదిగారిమాటలు వింటోంది—

తమ్ముడు భోజనంచేసి రావడంతోనే ముగ్గురూ కాస్సేపు బాతాఖానీవేశారు. రేపుమధ్యాహ్నమే ప్రయాణమవుతాము. దశమి ముహూర్తమేభాయం. మానాన్నగారి పేర యీనాడే వ్రాయండి. నేను వారియనుమతిని మీకు లేఖవ్రాయిస్తాను. మీరు ప్రయత్నంలో వుండండి అన్న శాస్త్రిమాటకు మామగారు "శుభం" అని వూకొకున్నాడు.

తరువాత అన్నదమ్ములిద్దరూ ఏమేమో మాటలాడుకున్నారు. తెల్లవారగానే కాఫీలుత్రాగి బచానాలు కట్టడం మొదలెట్టారు. అలాకడుతూనే శాస్త్రికమ్ముణ్ని పిలిచి—అబ్బాయీ! వదినెగారిని పలకరించావా?అఆంటేవిడనన్ను పలకిరిస్తే పలకరిద్దును కాకపోయినా ఏమని పలకరించను. అన్నాడు.

అయితే మాఅన్నగారు రమ్మంటున్నారని చెప్పకుండానీ తెలివి ఉపయోగించి ఆమె యిక్కడికి వచ్చేటట్లు గాచెయ్యి—అనడంతోనే నింపాదిగా కదిలోంచి బైటికొచ్చి వదినగారికోసం వెతి

కాదు. అన్నపూర్ణమ్మగారిని మా వదినగారేరండీ అనడిగాడు. ఆమె రాధను కేకవేస్తే వచ్చి చాటున నిలబడింది. అబ్బాయి గదిదగ్గరకు రమ్మనమనండి అని చెప్పి గిరుక్కున [illegible] దగ్గరకెళ్ళాడు. రాధ తలొంచుకొని అతనివెనకాలే గది[illegible] గోడచాటున నిలబడింది. వచ్చారన్నయ్యా అని చెప్పాడు. [illegible] సూట్కేసులో వున్న సామానులన్నీ ఆమెకోసం తెచ్చాను తీసుకో[illegible] ను పట్టుకెళ్ళియ్యన్నాడు.

"శాస్త్రితమ్ముడు వదినగారికి దగ్గరి[illegible] వెళ్ళి—[illegible] అన్నయ్య మీకిమ్మన్నాడని పెట్టె ఆమె[illegible] ఆమె [illegible] తలవంచు కొని నిలబడింది. ఆసమయంలో ఆమె ముఖంకేసి చూచి మా అన్నయ్య అదృష్టవంతుడు. కేవలం లక్ష్మీ[illegible] దీమెకళ్ళల్లో— మా అన్నయ్యకి [illegible] దొరికింది అనుకున్నాడు హృదయంలో—

రాధ పెట్టె తెరచి సామానులన్నీ తీస్తూ [illegible] కేసి చూసింది. ఏదేనా పట్టుకురండన్నాడు మరిది [illegible] ఆమె [illegible] తెచ్చి అవన్నీ అందులో పెట్టి యింట్లోకి తీసికెళ్ళి [illegible] లికి చూపించి—తల్లి చాలా ఆనందం పొందింది.

ఆమధ్యాహ్నము శాస్త్రి అత్తమామలవద్ద సెలవుపుచ్చుకున్నాడు. భార్యవద్ద సంజ్ఞలతోనే అనుమతి [illegible] శాస్త్రి తమ్ముడు అదనంగా వదినగారికి నమస్కారం చేసి సెలవు పుచ్చుకున్నాడు. అన్నదమ్ములిద్దరూ రైలు కెళ్ళిపోయారు.

పిదప నారాయణగారు అన్నపూర్ణమ్మగారూ తీరుబాటుగా కూర్చుని బాతాఖానీ వేసారు. రాధ దూరంగా నిలబడింది. నారాయణ భార్యతో—

"ముహూర్తమింక పదిరోజులుంది"

"నా ఆడపనుల కెన్నాళ్లో పట్టదు'

"మగపనులుమాత్రమేవంతెం—డబ్బువిసిరితే అన్నీగంటలో వస్తాయి'

"చుట్టాలని పిలవడం ఎట్లా"

"వీలుగావున్న వాళ్ళని పిలుస్తాను. లేనివాళ్ళకుత్తరాలే"

'సరేగాని ఉత్తరమంటే జ్ఞాపకం వచ్చింది—అల్లుడుగారికీ పనయిందటకదూ?"

'ఔను"

'ఎక్కడ'

'మద్రాసులోను-హైదరాబాదులోనూకాడా అయింది"

"ఎక్కడిది ఖాయం"

'ఎక్కడికెడితే అక్కడిదే ఖాయం'

"జీతమెంత?'

'ఏదైనా రెండువందలే'

'బాగానేవుంది"

'దాని అదృష్టంమంచిది'

"మదరాసు వెళ్ళిపోతుంది కాబోలు- మనకెలాతోస్తుంది."

'అలానే—పెట్టిపుట్టనప్పుడు ఏంజేస్తాం"

"అంతేలెండి, మీరు డబ్బుచాలుతుందో—చాలదో—చూసి ఇవ్వవలసినవాళ్ళనడిగి పట్టుకురండి"

'డబ్బు ఇంట్లోవున్నదే సరిపోవచ్చు."

"ఎంతవుంది"

'ఎనిమిదివందలు'

'చాలును"

"బట్టలుధరలు విపరీతంగావున్నాయి— అతనికి మంచిబట్టలు కావాలి'

'అలాగే కానివచ్చును"
అంటూ సత్యా దేవి వడిలో వడిపోయాడు.

* * *

రాధానీలకంఠశాస్త్రులకు ఆనాడు పునస్సంధానం. శాస్త్రి పగలంతా కార్యకలాపంలోనే మునిగున్నాడు, రాత్రి 8 గంటలకు సుముహూర్తం పీటలమీద కూచున్నారా దంపతులు. పదిమందిలో జరగవలసినతంతు బయటా-లోపలాగూడా జరిగింది. ముత్తయిదువలు రాధను పడకగదిలోకినెట్టి తలుపుపైనగొళ్లెం పెట్టారు.

రాధతల్లి మాత్రం ఉదయాన చాలాహడావుడిగావుంది- వచ్చి నలుగురిలో పకావి.. పెళ్ళికూతురు మంచిపనేచేసిందంటూ తోడి కాంతలదగ్గిరకొచ్చింది. ఏమిటమ్మా అన్నారువాళ్ళు.

'ఏమీలేదు—శోభనప్పెళ్ళికూతురు వీధికొచ్చింది"
"ఓహో! ఎన్నోనమర్తో!"

ఆమాటవిన్న రాధతల్లి, ఏదమ్మా—ఇది మలినమర్తే అంటూ పేరంటాళ్ళని పిలవడానికి హడావిడి చేస్తూంది.

నీలకంఠశాస్త్రి రాధకోసం ఏదోమిమపెట్టుకొని యిల్లంతా గాలించాడు. అదేసమయంలోనే అత్తగారిమాటలు చెవినిపడి గతుక్కుమని — మొహంతుమ్మల్లో పొద్దుపోకిట్లుగా చేసికొని - చేతులువిదలించుకుంటూ——

'మ లి న మ ర్త'

మంచిపనే—ఈఆడాళ్ళకి-వేళా పాళా-మంచీచెడ్డా లేకుండానే యిల్లాంటిపనులు—మూడురాత్రిలు గడవాలి.

సమాప్తి

